ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 03.10.2023 సమయం 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు నిజామాబాద్ నుంచి ఎన్టిపిసి సూపర్ పవర్ థర్మల్ ప్రాజెక్ట్ మొదటి యూనిట్ తో సహా 8 వేల కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించారు.
2. ఎంతో మంది బలిదానాలతో ఏర్పడిన తెలంగాణలో ప్రజల సంపదను ఒకే కుటుంబం దోచుకుంటుందని, అలాంటి కుటుంబానికి మరోసారి అవకాశం ఇవ్వద్దని ప్రధానమంత్రి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.
3. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు సన్నద్ధతపై కేంద్ర ఎన్నికల సంఘం ఈరోజు సమీక్ష ప్రారంభించింది.
4. సిద్దిపేట, సికింద్రాబాద్ మధ్య మొట్టమొదటి ప్యాసింజర్ రైల్ సర్వీస్ ఈరోజు ప్రారంభమైంది.

**LEAD PM:**
పెద్దపల్లి జిల్లాలో అత్యాధునిక సూపర్ థర్మల్ పవర్ మొదటి యూనిట్ అందుబాటులోకి వచ్చిందని, రెండవ యూనిట్ ను త్వరలో ప్రారంభిస్తామని ప్రధానమంత్రి నరేంద్రమోదీ తెలిపారు. ఈరోజు నిజామాబాద్ నుంచి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన తర్వాత మాట్లాడుతూ మోదీ... NTPC తో తెలంగాణ ప్రజలకు 4 వేల మెగా వాట్ల విద్యుత్ అందుతుందన్నారు.

బైట్

తెలంగాణ ప్రజలకు బీబీనగర్ లో ఎయిమ్స్ ఏర్పాటు చేస్తామని చెప్పారు. కేంద్ర మంత్రి, రాష్ట్ర బిజెపి అధ్యక్షుడు కిషన్ రెడ్డి మాట్లాడుతు... మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలో ఎక్కడా కరెంట్ కొరత లేదని అన్నారు. ప్రధానమంత్రి బహిరంగ సభకు పెద్ద సంఖ్యలో ప్రజలు, పసుపు రైతులు తరలివచ్చారు. వేదిక వద్ద రైతుల కోసం ప్రత్యేక గ్యాలరీని ఏర్పాటు చేశారు.

**SDP**

**ADD PM:**
నిజామాబాద్ నుండి విద్యుత్, రైలు, ఆరోగ్యం వంటి ముఖ్యమైన రంగాల్లో సుమారు 8 వేల కోట్ల రూపాయల విలువైన వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రారంభించారు. NTPC కి చెందిన తెలంగాణ సూపర్ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ మొదటి దశ 8 వందల మెగా వాట్ల యూనిట్ ను మోదీ దేశానికి అంకితం చేశారు. దీనివల్ల తక్కువ ధరకే విద్యుత్ ను రాష్ట్రానికి అందించడంతో పాటు ఆర్థికాభివృద్ధికి కూడా ఊతం లభిస్తుంది. దేశంలోని అత్యంత పర్యావరణ అనుకూల పవర్ స్టేషన్లలో ఇది కూడా ఒకటి. మనోహరాబాద్, సిద్దిపేటలను కలిపే కొత్త రైల్వే లైన్, ధర్మాబాద్, మనోహరాబాద్, మహబూబ్ నగర్, కర్నూల్ మధ్య విద్యుద్దీకరించిన ప్రాజెక్టుతో సహా వివిధ రైలు ప్రాజెక్టులను మోదీ దేశానికి అంకితం చేశారు. 76 కిలో మీటర్ల పొడవైన మనోహరాబాద్, సిద్దిపేట రైలు మార్గం ఈ ప్రాంతంలో సామాజిక, ఆర్థికాభివృద్ధికి ముఖ్యంగా మెదక్, సిద్దిపేట జిల్లాల్లో అభివృద్ధికి దోహదపడుతుంది.

ధర్మాబాద్, మనోహరాబాద్, మహబూబ్ నగర్, కర్నూల్ మధ్య విద్యుద్దీకరణ ప్రాజెక్ట్, రైళ్ల సగటు వేగాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. అలాగే ఈ ప్రాంతంలో పర్యావరణ అనుకూల రైలు రవాణాకు దారి తీస్తుంది. ఈ ప్రాంతంలో స్థానికి రైలు ప్రాయణికులకు ప్రయోజనం చేకూర్చేలా సిద్దిపేట, సికింద్రాబాద్, సిద్దిపేట రైలు సర్వీస్ ను ప్రధానమంత్రి జెండా ఊపి ప్రారంభించారు. ప్రధానమంత్రి ఆయూష్మాన్ భారత్ హెల్త్ ఇన్ ఫ్రా స్ట్రక్చర్ మిషన్ కింద రాష్ట్ర వ్యాప్తంగా 20 క్రిటికల్ కేర్ బ్లాక్ ( CCB) లకు ప్రధానమంత్రి శంకుస్థాపన చేశారు. రాష్ట్రంలోని 20 జిల్లా ప్రధాన కార్యాలయాల్లో ఈ CCB లను నిర్మిస్తారు. ఇవి తెలంగాణ వ్యాప్తంగా జిల్లా స్థాయి క్రిటికల్ కేర్ మౌలిక సదుపాయలను పెంచి రాష్ట్ర ప్రజలకు ప్రయోజనం చేకూరుస్తాయి.

**SDP**

**PM PUBLIC MEETING:**

ఎంతో మంది బలిదానాలతో ఏర్పడిన తెలంగాణలో ప్రజల సంపదను ఒకే కుటుంబం దోచుకుంటుందని, అలాంటి కుటుంబానికి మరోసారి అవకాశం ఇవ్వద్దని ప్రధానమంత్రి ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈరోజు నిజామాబాద్ లో జరిగిన ఇందూర్ ప్రజా గర్జన సభలో మాట్లాడుతు ప్రధానమంత్రి.... మహిళా బిల్లు ఆమోదంతో భవిష్యత్తులో మరింత మహిళా శక్తిని చూడవచ్చని అన్నారు. ఓట్ల రూపంలో బిజెపిని ఆశీర్వదించాలని తెలంగాణలోని తల్లులు, సోదరీమణులను కోరారు. ఈసారి తెలంగాణ బీఆర్ఎస్ ఓటమి ఖాయమని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

**SDP**

ECI:
తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు సంసిద్ధతను పూర్తి స్థాయిలో భారత ఎన్నికల సంఘం అంచనా వేయడం ప్రారంభించింది. ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ నేతృత్వంలోని ఈసీ బృందం - వివిధ రాజకీయ పార్టీలు లేవనెత్తిన సమస్యలను పరిశీలించింది. బీజేపీ , బీఆర్ఎస్, కాంగ్రెస్, ఆప్, సీపీఐఎం బీఎస్పీ , ఎంఐఎం తదితర పార్టీల ప్రతినిధులతో ఈసీ సమావేశమైంది. ఎన్నికల కమిషనర్లు అనుప్ చంద్ర పాండే , అరుణ్ గోయెల్‌తో పాటు ఈసీ సీనియర్ అధికారుల బృందం ఈ సమావేశానికి హాజరయ్యారు. రాజకీయ పార్టీలు క్లీన్ ఓటరు జాబితాలను ప్రస్తావిస్తూ... గత ఎన్నికల సమయంలో జరిగిన పొరపాట్లు పునరావృతం కాకుండా చూడాలని కోరారు. బీజేపీ, కాంగ్రెస్, ఆప్, నేషనల్ పీపుల్స్ పార్టీ సహా ఆరు జాతీయ పార్టీలు, బీఆర్ఎస్, టీడీపీ, ఎంఐఎం సహా నాలుగు ప్రాంతీయ పార్టీల ప్రతినిధులు ఈసీని కలిశారు. ఈసిఐ ఈ సాయంత్రం 20కి పైగా ఎన్ ఫోర్స్ మెంట్ సంస్థలకు కూడా కలుసుకుంటుంది. ఈసిఐ జిల్లా కలెక్టర్లు, ఎస్పీలను రేపు కలుసుకుంటుంది.

**MSL**

**సిద్దిపేట- సికింద్రాబాద్ రైలు ప్రారంభం**

సిద్దిపేట, సికింద్రాబాద్ మధ్య మొట్టమొదటి ప్యాసింజర్ రైలు ప్రారంభమైంది. నిజామాబాద్ నుంచి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈ రైలును వర్చువల్ గా ప్రారంభించ గా, సిద్దిపేట రైల్వే స్టేషన్ లో మంత్రి హరీష్ రావు ఈరైలుకు జెండా ఊపారు. రైలు ప్రారంభించిన అనంతరం మంత్రి హరీష్ రావు సిద్దిపేట నుంచి దుద్దెడ వరకు రైలులో ప్రయాణించారు.

**సిద్దిపేట జిల్లా పీటీసీ,**

**KTR:**

పురపాలక శాఖ మంత్రి తారక రామారావు, హోం మంత్రి మహమ్మూద్ అలీ ఈరోజు జగిత్యాల జిల్లా కేంద్రంలో 38 కోట్ల రూపాయలతో నిర్మించిన జిల్లా పోలీస్ కార్యాలయ సముదాయాన్ని ప్రారంభించారు. జగిత్యాలలో సమీకృత మార్కెట్ సముదాయాన్ని 3 వేలకు పైగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కూడా ప్రారంభించారు. అనంతరం ధర్మపురిలో 50 పడకల మాతా శిశు సంక్షేమ ఆసుపత్రిని ప్రారంభించారు. 247 కోట్ల రూపాయల విలువైన అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. జగిత్యాల, ధర్మపురిలో జరిగిన బహిరంగ సభల్లో మంత్రులు మాట్లాడుతు... బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాల గురించి వివింరిచారు.

**PTC, JAGITYALA**

**HARISH RAO:**

రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ముఖ్యమంత్రి చంద్రశేఖరరావును అత్యధిక ఓట్ల మెజారీతో గెలిపించాలని ఆర్థిక శాఖ మంత్రి హరీశ్ రావు గజ్వేల్ ప్రజలకు పిలుపునిచ్చారు. సిద్దిపేట జిల్లా, ములుగు మండలం , బండ మైలారం పారిశ్రామికవాడలో 33/11 కేవీ విద్యుత్తు సబ్ స్టేషన్ ను బైలాంపూర్ గ్రామ పంచాయతీ భవనాన్ని , చిన్న తిమ్మాపూర్ గ్రామ పంచాయతీ భవనాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హరీష్ రావు. .. గజ్వేల్ ప్రాంతంలో నెలకొన్న 50 ఏళ్ళ నీటి కష్టాన్ని ముఖ్యమంత్రి తొలగించారని మంత్రి అన్నారు.

**PTC, GJWL**

**SRINIVAS GOUD:**

మహబూబ్ నగర్ జిల్లా , హన్వాడ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కేసీఆర్ క్రీడా సామాగ్రి కిట్ల రాష్ట్ర స్థాయి పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర ఎక్సైజ్, క్రీడా శాఖల మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ... అన్ని గ్రామాల్లో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసి, క్రీడా సామాగ్రిని పంపిణీ చేసిన ఘనత దేశంలో మన

రాష్ట్రానికి మాత్రమే దక్కుతుందని  అన్నారు.  రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి కూడా  ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**STRINGER, MBNR**

**AGNIVEERS:**

హైదరాబాద్‌లోని ఆర్టిలరీ సెంటర్‌లో   ఈరోజు ఉదయం  రెండో బ్యాచ్ అగ్నివీర్ పాసింగ్ ఔట్ కార్యక్రమం  జరిగింది. జనరల్ ఆఫీసర్ కమాండింగ్ తెలంగాణ   , ఆంధ్ర సబ్ ఏరియా మేజర్ జనరల్ రాకేష్ మనోచా పరేడ్‌ను  సమీక్షించారు. చారిత్రాత్మక సంఘటన సమయంలో ఆర్టిలరీ రెజిమెంట్‌లో  2,700  మందికి  పైగా అగ్నివీర్‌లు చే  రారు.  అగ్నివీరులు  31 వారాల   పాటు దేహదారుడ్య, మానసికంగా శిక్షణను పూర్తి చేసిన తర్వాత సంబంధిత ఆర్టిలరీ రెజిమెంట్‌లలో ఇప్పుడు చేరుతారు.

**MSL**

**BATUKAMMA:**

రాష్ట్ర ప్రభుత్వం రేపటి నుంచి బతుకమ్మ చీరల పంపిణీని ప్రారంభించనుంది. ఇప్పటికే 80 శాతం చీరలను పంపిణి కేంద్రాలకు రవాణ చేశారు. ఈ ఏడాది చేనేత సంఘాల ఆధ్వర్యంలో 354 కోట్ల రూపాయలతో కోటికి పైగా చీరలను సిద్ధం చేశారు.

**DESK**

**ALL INDIA RADIO : HYDERABAD**

**REGIONAL NEWS BULLETIN DATED 3rd  OCTOBER, 2023**

**JNR : HR** **PAGE NO: 01**

**<u>NIRMALA;</u>** Union finance Minister Nirmala Sitharaman said that the revenue generated through CESS is used for multi purpose cooperative societies all over the country so that the common man is benefited. Speaking in a programme at Coimbatore the finance minister said that the tax revenue is shared with State governments and revenue earned  from CESS is used for the development of economy. NSD 5

**<u>CHANDRABABU:</u>** The Supreme Court today refused to pass any interim relief on a petition filed by Telugu Desham Party Supreme and Former Chief Minister